


# చలి

'అత్రి'

కిటికీ దగ్గిర నిలబడి అలా చీకటిలోకి చూస్తుంటే వెనక్కి రావాలని పించటం లేదు. స్ట్రీట్ లైట్ వెలుగులో ఎదురుగా అరుగు మీద నిద్రపోతున్న వాడు కనిపిస్తున్నాడు..... కేవలం నిక్కరు, చొక్కాతోటి. కప్పుకోటానికేనా ఏం లేకుండా ఆ దుమ్ములో, చర్మాన్ని కొరికే చలిలో వాణ్ణి అలా చూడటం నా కిది మొదటిసారి కాదు.

వాణ్ణి గురించి ఆలోచన వచ్చినప్పుడల్లా బతుకు భయపెడుతూనే ఉంటుంది. బాబిగాడు నిద్దర్లో అస్తమానం కదలటం కళ్ళ ముందు కనిపిస్తుంది. అది ఉత్త కదలటం కాదని, దుప్పటి చాలని యాతనని తెలుసు ... ముగ్గురు పిల్లలకీ ఒక్కటే దుప్పటి. ప్రతి చలికాలం ఎత్తి చూపే మార్పే ఉంది ఇంట్లో, పెరుగుతూ ఉన్న పేదరికాన్ని. ఈ నాడు గడుపు

వాడి భావిని గురించి మనస్సులో చిత్రం ఏర్పడుతూంది అనేక మైన రంగుల్లో. అందులో ఎక్కువ బలమైన రంగు. అలా నడుస్తూనే ఉన్నాం.

"పోనీ ఇలా ఎందుకు, చదువుకోరాదూ?" అన్నాను.

'ఎవరు చదివించేది? ... అయినా ఇప్పుడేం చదువు ఇంక? ...' అంటాడేమో అనిపించింది. ఏం మాట్లాడడు వాడు.

"ఏం?" అని మళ్ళీ అడిగాను చిన్నాటి ఆశతో.

"చదువుకుని ..." రెండేళ్ళ క్రితం బి. ఏ. పాసయి ఊరికే తిరుగుతున్న మా వాడు వస్తున్నాడు ఎదురుగా.

మావాణ్ణి చూస్తూ మాట పూర్తి చెయ్యలేదు వాడు. నాకు మళ్ళీ అడగా లనిపించలేదు.

చదువుని, ఉద్యోగంకోసం, విజ్ఞానం కోసం అని విడివిడిగా ఆలోచించే శక్తి లేదు వాడిలో. విపులంగా చెప్పినా అర్థంచేసుకునే ఓపికా లేదు.

ఇంకొంచెం దూరం తరిగింది నడకలో.

"ఇంక వెళ్ళనా? ..." చేతిని కొంచెంగా వెనక్కి లాగుతూ అడిగాడు వాడు. ఈ సారి నాకూ సమాధానం చెప్పాలనిపించలేదు. మనసులో నిర్ణయానికి బలం ఏర్పరుచుకుంటు న్నాను. ఆలోచన సాగుతూనే ఉంది. మార్గాలని తర్కించుకుంటూ నడుస్తూనే ఉన్నాను వాడితో. గుండెని ఇరుకు చేసుకోక తప్పలేదు! వాడి కోసమే, వాడి భావికోసమే! తృప్తి అనిపించినా, ఆ తృప్తిలోపల వన్నగా ఏదో బాధ మెలికలు తిరుగుతూంది.

"నిన్ను పోలీస్ స్టేషన్‌కి తీసుకు వెడుతున్నాను" అన్నాను.

అలాగే నడుస్తున్నాడు వాడు నిర్లక్ష్యంగా, ఎంతో మొండితనంగా. వాడి కేదేనా బాధ ఉంటే నా చేతిలోని రెండో చేతిని వాడికి పిలుగా ఊపుకోడానికి కుదరవందుకేమో అనిపించింది.

కటకటాల్లో అటువైపు తిరిగాడు వాడు. వాళ్ళు ఇచ్చిన తెల్ల కాగితం మీద వాళ్ళు చెప్పించే రాసి బయట పడ్డాను.

"ఏంచేస్తారో వాణ్ణి ... తంతారేమో? ... లాఠీలతో, బూట్లతో... శిక్ష పడుతుందేమో! ఆ పసి మనసు ఈ తాకిడికి ఎలా మారుతుందో ... ఇంత జరిగినా వాడిలో నే కోరుకుంటున్న మార్పు వస్తుందా? ... చేసిన పని మంచిదే అని తెలుసు. మరి ఈ తపనంతా ఎందుకు? వాడిమీద నాకున్న జాలిని నా అంతగా నేనే ఖూనీ చేసుకున్నందుకా...'

ఊహ వచ్చిన దగ్గిరనుంచి అంటుండేది అమ్మమ్మ, నాది వట్టి జాలి మనసని. ఆ మాటల ప్రభావం కొంతేనా లేకపోలేదు. చిన్నప్పటినుంచి అలవాటు చేసిన ఒక పదార్థం మీద రుచి లాంటిదా ఈ జాలి? చాలా వాటిని జాలిగా ఆలోచించటం వల్ల ఏర్పడుతున్నదా ఇది?

ఆ రాత్రి రాజ్యం... ఆ అమ్మాయి చేసింది తప్పని తెలుసు. జీవించటంలో నేర్పని, ఆ మాత్రం లౌక్యం అవసరమని ... ఆ అమ్మాయికి తప్పని సరి అనే అవసరాలతో ఆ జాలిని బల పరుచుకున్నాను.

ఇల్లు చేరాక కూడా తపన తగ్గిపోలేదు. కిటికీ తలుపులు వేసేసినా రాత్రి అంతా కలత నిద్రతోనే గడిచింది.

తెల్లారి లేవటం దగ్గిరనుంచి అటుగు వైపు చూడకుండానే ఆఫీసుకు బయలు దేరాను.

ఆశ్చర్యం ... వాడే ఎదురుగా ... అలాగే నిర్లక్ష్యంగా, మొండిగా సిగరెట్టు కాల్చుకుంటూ ...

దగ్గిరకి రాగానే నవ్వాడు. వింతైంది, సహజమైంది కా దా నవ్వు.

"ఎలా వచ్చావు?"

మళ్ళీ నవ్వాడు.

"నిన్ననే వదిలేశారా? ..."

"ఉట్టి వెర్రి వంతులువి! నిన్ను తప్పించమంది పోలీసోళ్ళకి అప్ప చెప్పటానికి కాదు. వాళ్ళు తన్నకుండా..." వాడి నిర్లక్ష్యం, హేళన ముఖం మీద ఈడ్చి కొడుతున్నట్టుంది.

"ఎలా వచ్చావు?" నాకు ఆ విషయమే అయోమయంగా ఉంది.

"ఇది మామూలే... పోలీసోళ్ళకి తెలియకుండా చెయ్యగలమా? దీనికి భయం లేదు. . . ఏనాడో అలవాటయింది. ఇంకా దెబ్బలకే బాగా అలవాటు పడలేదు...."

నాలో పైకి కనిపిస్తున్నది ఆశ్చర్యమేమో! ... గుండెల్లో మండుతూంది. ఏడుస్తూంది...

"వాళ్ల మామూలు వాళ్లకి ఏనాడో కుదిరున్నయే... నేనే కాదు, నాలాంటోళ్ళు చాలామం దున్నారు."

"నీలాంటి వాళ్లా?" అనడం మినహా ఇంకేం చలనం కలగలేదు నాలో...

"నాలాటోళ్లే ... నావయసోళ్లే,



ప్రశాంతత ఫొటో—శర్వాణి (మద్రాసు-18)

కాని, నా అంత చెయ్యి తిరిగిన వాళ్ళు కాదులే..."

అలాగే నిర్లక్ష్యంగా సిగరెట్టు కాలుస్తూ సాగిపోయాడు.

'అవును. వాడి వయసే ... జాలిని తొందరగా ఆకట్టుకోగల వయసు.'

ఆఫీసు వైపు నడక చురుగ్గా సాగ లేదు. రాత్రంతా పడిన బాధకి ప్రయోజనం ఏం లేదు. సోమరులుగా, వ్యక్తిత్వం లేనివాళ్లగా ఇతరుల్ని తయారు చేసే జాలిని ప్రయోజనంకోసం చంపుకోటంలో తప్పులేదు. చేసిన పని సరైందే. లోటు నాలో లేదు. లోటున్నచోటు వేరు.

వాళ్ల చేతిమంచి వాడు తప్పించుకున్నందుకూ కాదు, వాళ్ళు వదిలేసినందుకూ కాదు నా బాధ. వాడి జీవితం మారదు... అందుకు... గుండెల్లో నే చేసుకున్న ఖూనీకోసం నా బాధ...

దొరకగానే వీళ్లనెందుకు ఇంత నిర్దాక్షిణ్యంగా కొడతారో తెలిసింది.

* * *

ఈ మధ్యన వాడు కనపడడం లేదు. వాడు ఆఖరు సారిగా కనబడ్డ తెందరోజులు—రాజ్యం వాడితో అరుగ మీదే గడిపింది. మళ్ళీ వాళ్ళిద్దరూ కలిసి వెళ్లిపోయా రనుకోటానికి గట్టి ఆధారం లేదు. కాని, వాళ్ళిద్దరూ కలిసే వెళ్లి ఉంటారని నా నమ్మకం. వాళ్ల చేరువ ... ఎక్కడేనా వాళ్ల జీవిత ఎలా ఉంటుందో! ...

అలవాటు పడిన భయాలతో, ప్రమాదాలతో, సంకేతాలతో, రోగాలతో, పోలీసులతో ...

"కాలో ... చెయ్యో తీసెయ్యడమే..."—ఆ గొంతు మరుపు రాదు నాకు.

వాడి జీవితం ఏనాటికేనా జాలిపడవలసిందే... ఎవరో ఒకరు. కాని, కేవలం జాలిపడడమే కాకుండా, నిండుగా ప్రయత్నించి వాడి జీవితంలో ఎవరేనా మలుపు తేగలిగితే ...

ఎదురుగా ఖాళీ అరుగే ... నేను జాలిపడటానికి నా జాలి తప్ప ఇంకేం లేదు... ★